కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 17 మే 2025
సంపుటి: 15, సంచిక: 41, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## హరీష్ రావు నివాసానికి కేటీఆర్

అమెరికాకు చేరుకున్న కవిత

2



# మంత్రులు కమిషన్లు తీసుకుంటరు





### తాను బీఆర్ఎస్ మంత్రుల పని తీరుపై మాట్లాడానన్న మంత్రి సురేఖ

- పైసలు తీసుకోనిదే మంత్రులు ఏ పనీ చేయరు
- ఏ ఫైల్ కదలాలన్నా డబ్బులు ఇవ్వాల్సిందే
- కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు
- ఇప్పటికైనా ఒప్పుకున్నారన్న కేటీఆర్
- కమిషన్ మంత్రుల పేర్లను బయట పెట్టాలని డిమాండ్
- అరబిందో ఫౌండేషన్ నూతన భవన నిర్మాణం చేసి మంత్రి కొండా సురేఖ

వరంగల్ మే 16 (నిఘా న్యూస్) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పలు వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలుస్తున్న మంత్రి కొండా సురేఖ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే అనేక సార్లు ఆమె చేసిన వ్యాఖ్యలతో పార్టీకి నష్టం జరగ్గా తాజాగా, ప్రభుత్వంలోని మంత్రులపైనే ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మంత్రుల దగ్గర ఏ పని జరగాలన్నా అని ఆమె అన్నారు. వరంగల్ కృష్ణ కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో రూ.5కోట్ల సీఎస్ఆర్ నిధులతో అరబిందో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన భవనం నిర్మిస్తున్నారు. ఈ భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నా దగ్గరకు కొన్ని కంపెనీల ఫైల్స్ వస్తుంటాయి. మాములుగా మంత్రులు డబ్బులు తీసుకొని ఫైళ్లను క్లియర్ చేస్తారు. నేను అలా కాకుండా సమాజ సేవ చేయమంటాను. నాకు నయా పైసా అవసరం లేదని, కాలేజీ అభివృద్ధి చేయాలని" ..మిగతా 2లో

### మంత్రి సురేఖ వ్యాఖ్యలు బాధాకరం

దర్యాప్తు ప్రారంభించాలని కిషన్ రెడ్డి డిమాండ్ 2



## సెలబ్రిటీల నుండి... దేశ భక్తిని ఆశించలేం

### దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే అదే చివరి రోజు

### ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పాం

### విజయవాడ తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కళ్యాణ్

విజయవాడ మే16 (నిఘా న్యూస్) తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగుపెట్టినా వారికదే చివరిరోజు అవుతందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతమాత కీర్తి ప్రతాపాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు. జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని సీఎం చంద్రబాబు ..మిగతా 2లో

## నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు

వర్షాకాలం సాగుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచన



2

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బీజేపీ తిరంగా యాత్ర కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ మే16 (నిఘా న్యూస్) భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్ర వాదుల అంతు ..మిగతా 2లో



## రేవంత్ భట్టి మధ్య... తారా స్థాయికి విభేదాలు

### రాష్ట్రం దివాళా తీసిందన్నా పట్టించుకోని భట్టి

### మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న రేవంత్

### బీజేఎల్‌పీ నేత ఎలేటి మహేశ్వర రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్ మే16 (నిఘా న్యూస్) మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని మంత్రి మండలి రెండుగా ..మిగతా 2లో

## ఇప్పటి వరకు... ట్రైలర్ మాత్రమే చూపించాం

అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి



భుజ్ మే 16 (నిఘా న్యూస్) దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సిందూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్‌బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ ..మిగతా 2లో



## సింధూ జలాల వినియోగానికి... భారీ రిజర్వాయర్ల నిర్మాణం

పాకిస్థాన్‌కు నీటి చుక్క వెళ్లకుండా నిర్మాణాలు

పాకిస్థాన్‌తో భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న కేంద్రం

2

## పిల్లలమర్రి అందాలకు ముద్దుగుమ్మలు

700 ఏళ్ల నాటి పిల్లలమర్రి అందాలకు సుందరీమణులు ఫిదా

22 మంది అందగత్తెలతో కూడిన బృందం పర్యటన

పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు




2



## పిల్లలమర్రి అందాలకు
# ముద్దుగుమ్మలు

మహబూబ్‌నగర్, మే16 (నిఘా న్యూస్) మహబూబ్‌నగర్ జిల్లాలోని 700 ఏళ్లనాటి పిల్లలమర్రిని ప్రపంచ సుందరీమణులు సందర్శించారు. పిల్లలమర్రి చరిత్ర, ప్రాముఖ్యతను అధికారులు వారికి వివరించారు. మే 10 నుంచి హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా ఇవాళ 22 మంది అందగత్తెలతో కూడిన బృందం పిల్లలమర్రిని సందర్శించింది. అక్కడే ఉన్న విజయనగర కాలంనాటి రాజ రాజేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అక్కడి నుంచి సమీపంలోని పురావస్తుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మ్యూజియాన్ని వీక్షించారు. 16, 17, 18వ శతాబ్దం కాలం నాటి వస్తువులను, విగ్రహాలను పరిశీలించారు.

సుమారు 3 నుంచి 4 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పిల్లలమర్రి మర్రి చెట్టు ఆవరణలో సుందరీమణులు మొక్కలు నాటారు. వారికి ఈ భారీ వృక్షం ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ మర్రిచెట్టు సంరక్షణ తీరు, భావితరాలకు అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై అధికారులు ముద్దుగుమ్మలకు వివరించారు.

గద్వాల, నారాయణపేట చేనేత చీరల ప్రదర్శన : తేనేటి విందు స్వీకరించి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించడంతో పాటు వెదురుతో తయారు చేసిన ఆకృతులు, వెదురు బుట్టలు, అలంకరణ ఆకృతులు, హస్తకళా నైపుణ్యం, మహిళా సంఘాల హస్తకళలు, నేతన్నల గొప్పతనాన్ని, మగ్గాలతో నేసిన చీరలను వివిధ రకాల వంటకాలను ప్రత్యేక స్టాళ్లలో ప్రదర్శించారు. వీటిని సుందరీమణులు ఆసక్తిగా వీక్షించారు. అందాల భామలకు గద్వాల, నారాయణపేట చేనేత చీరలను పరిచయం చేశారు.

పిల్లలమర్రి అందాలు భామల ఫోన్లలో : ప్రత్యేక అతిథులను ఆకట్టుకునేలా పిల్లలమర్రి ప్రాంతాన్ని ఆకట్టుకునేలా అధికారులు తీర్చిదిద్దారు. వాల్ పెయింటింగ్, ల్యాండ్ స్కేపింగ్, పచ్చదనం, మహావృక్షం వద్ద ఆకర్షణీయమైన పూలమొక్కలు, ఫొటో షూట్‌కు అనుగుణంగా వ్యూ పాయింట్‌లను ఉంచారు. ప్రపంచ సుందరీమణుల సందర్శన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పిల్లలమర్రి అందాలను అందాల భామలు వారి ఫోన్లలో బంధించుకున్నారు.

# హరీష్ రావు నివాసానికి కేటీఆర్

### అమెరికాకు చేరుకున్న కవిత

హైదరాబాద్ మే16(నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా, మాజీ మంత్రి, సిద్ధిపేట్ ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసానికి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు- హరీష్ రావుతో సమావేశం అయినట్లు- తెలుస్తుంది. తాజా రాజకీయలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు హరీష్ రావు తండ్రి ఆరోగ్య పరిస్థితిని కూడా కేటీఆర్ అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తుంది. అయితే, మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అమెరికాకు ప్రయాణమై వెళ్ళనున్నారు. తన కుమారుడి గ్రాడ్యుయేషన్ కార్యక్రమం కోసం ఆమె అమెరికాకు వెళ్తున్నారు. ఇప్పటికే యూఎస్ లో కవిత భర్త అనిల్ ఉన్నారు. ఈ నెల 23వ తేదీన తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. ఇటువంటి సమయంలో కేటీ-ఆర్, హరీశ్ రావు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో ఉత్కంఠ రేపుతుంది. కాగా శుక్రవారం ఉదయం మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు.

## రేవంత్ భట్టి మధ్య...
# తారా స్థాయికి విభేదాలు

మొదటి పేజీ తరువాయి...

చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని, తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే ఆ శాఖలపై పట్టు పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూజ్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు
# అమ్మేవారిపై కఠిన చర్యలు

హైదరాబాద్ మే16 (నిఘా న్యూస్) వానాకాలం పంట సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్నిచోట్ల టాస్క్‌ఫోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయి, ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.

వర్షాకాలం సాగపై : నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుందని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసానిచ్చారు.

నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించాలి : ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్‌డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దని, విత్తన ప్యాకెట్లు కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెట్‌ను పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## సింధూ జలాల వినియోగానికి...
# భారీ రిజర్వాయర్ల నిర్మాణం

### పాకిస్తాన్‌కు నీటి చుక్క వెళ్లకుండా నిర్మాణాలు
### పాకిస్థాన్‌తో భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న కేంద్రం

న్యూఢిల్లీ మే16 (నిఘా న్యూస్) సింధు, జీలం, చీనాబ్ నదులపై కొత్తగా డ్యామ్‌లు, భారీ రిజర్వాయర్లు త్వరితగతిన నిర్మించాలని భారత్ భావిస్తోంది. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతోంది. ఈ మేరకు శీఘ్ర ప్రణాళికలు సిద్ధంచేస్తోంది. పాక్‌కు ఇక్కడి నుంచిచుక్కనీరు కూడా వెళ్లకుండా ఉండేలా వీటిని అమలు చేయబోతున్నారు. ఏప్రిల్ 22 పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోయిన తర్వాత పాకిస్థాన్‌తో భారత్.. సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సింధు నది, దాని ఉప నదుల్కైన జీలం, చీనాబ్ జల వనరుల్ని మరింత మెరుగ్గా ఉపయోగించుకునేందుకు ఆయా నదులపై కొత్త ప్రాజెక్టుల ప్రణాళిక, అమలును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా రణబీర్ కాలువను విస్తరించే ప్రణాళికను కూడా సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఇది భారత్ చేపట్టాలని భావిస్తోన్న కీలక ప్రణాళికలలో ఒకటి. రణబీర్ కాలువ పొడవును 120 కి.మీ.కు రెట్టింపు చేయాలని, తద్వారా సెకనుకు 150 క్యూబిక్ మీటర్ల నీటిని మళ్లించడానికి వీలు కలుగుతుందని అంటున్నారు. ప్రస్తుతం దీని సామర్థ్యం 40 క్యూబిక్ మీటర్లు. దీంతోపాటు, సింధు, చీనాబ్, జీలం నదుల నుండి నీటిని మూడు ఉత్తర భారత రాష్ట్రాలలోని నదుల్లోకి తరలించే అవకాశాన్ని కూడా పరిశీలిస్తున్నట్టు రాయిటర్స్ వార్తా సంస్థ చెబుతోంది. ప్రస్తుతం సింధు దాని ఉప నదులపై ఉన్న చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని ప్రస్తుతం ఉన్న 3,360 మెగావాట్ల నుండి 12 వేల మెగావాట్లకు పెంచాలని భావిస్తున్నట్టు- చెబుతున్నారు. కొత్తగా భారత్ ఈ నదులపై కనీసం ఐదు నీటి నిల్వ ప్రాజెక్టులను గుర్తించిందని, వాటిలో నాలుగు చీనాబ్, జీలం ఉపనదులపై ఉన్నాయని తెలిపింది. కాగా, పాకిస్తాన్‌లోని దాదాపు 80



శాతంపొలాలకి, అన్ని జలవిద్యుత్ ప్రాజెక్టులు కూడా సింధు నీటి ప్రవాహంపై ఆధారపడి ఉన్నాయి. పాకిస్తాన్ తో భారత్ సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసుకున్న తర్వాత మే ప్రారంభంలో పాకిస్తాన్‌లోని కీలకమైన ప్రాజెక్టుల్లో నీరు 90శాతం వరకు తగ్గిందిని చెబుతున్నారు. సింధునది టిబెట్‌లోని మానసరోవర్ దగ్గర ఉద్భవించి, అరేబియా సముద్రంలో కలుస్తుంది. ఈ నది భారత్ లోని ఉత్తర, పాకిస్తాన్ లోని తూర్పు, ఆగ్నేయ ప్రాంతాల్లో ప్రవహిస్తుంది.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపించాం

మొదటి పేజీ తరువాయి...

ఆపరేషన్ సిందూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటుందో చూపించిందని, మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు-) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటు-ంబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటు-ంబానికి రూ.14 కోట్లు- చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.



# మంత్రులు కమిషన్లు తీసుకుంటరు

మొదటి పేజీ తరువాయి...

చెప్పినట్లు మంత్రి తెలిపారు. తాజాగా ఆమె వ్యాఖ్యలు రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగడంతో ఆమె స్పందించారు. తాను బీఆర్ఎస్ హయాంలో పనులు చేయాలంటే అప్పటి మంత్రులు డబ్బులు తీసుకునేవారు అని చెప్పానని తెలిపారు. తన వ్యాఖ్యలను కొందరు వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఇప్పటికైనా నిజం ఒప్పుకున్నారని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ కమీషన్ సర్కార్ నడుపుతోందని ఆరోపించారు. కమీషన్లు తీసుకోకుండా మంత్రులు సంతకాలు చేయరన్నారు. 30 శాతం కమీషన్లతో ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. కమీషన్లు తీసుకున్న వారి పేర్లను మంత్రి బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కొండా సురేఖ వ్యాఖ్యలపై విచారణకు ఆదేశించగలరా అని ప్రశ్నించారు.

# మంత్రి సురేఖ వ్యాఖ్యలు బాధాకరం

### కిషన్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్ మే 16 (నిఘా న్యూస్) తెలంగాణలో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మంత్రులు కమీషన్లు తీసుకోకుండా సంతకాలు చేయరు అని మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. దీంతో, ఆమె వ్యాఖ్యలపై తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. ఏయే మంత్రి ఎంత కమీషన్లు తీసుకున్నారో దర్యాప్తు చేపట్టాలని రేవంత్ సర్కార్‌ను డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ కొండా సురేఖ మంత్రులు కమిషన్లు తీసుకోవడం కామన్ అనడం బాధాకరం. అంటే రాష్ట్రంలో మంత్రులు కమీషన్లు తీసుకుంటున్నారని ఒప్పుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని ఇదే డిమాండ్ చేస్తున్నాం. ఏయే శాఖ మంత్రి ఎంత తీసుకున్నారో దర్యాప్తునకు ఆదేశించాలి. మంత్రులు తీసుకున్న కమీషన్లు బయట పెట్టాలి అని వ్యాఖ్యలు చేశారు.

**రాజకీయాలకు అతీతంగా తిరంగా యాత్ర..**

ఇదే సమయంలో తిరంగా యాత్రపై మాట్లాడుతూ పహల్గాం ఘటనలో 26 మందిని ఉగ్రమూకలు హతమార్చారు. మానవత్వం లేకుండా పిల్లల ముందు తండ్రిని, భార్య ముందు భర్తను పేర్లు అడిగి హతమార్చారు. మానవ సమాజానికే సవాల్ గా మారిన ఈ ఘటనను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది.



# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం


మొదటి పేజీ తరువాయి...

చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థైర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

# సెలబ్రిటీల నుండి దేశ భక్తిని ఆశించలేం

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని, సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్ టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ,వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ



అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్థవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే ఎదురుదెబ్బ చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఇటీ-వల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టు-కున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటు-గా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు. మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే, వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఘీభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీటైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం చర్చలు సమాంతరంగా వెళ్లలేవు. ఉగ్రవాదం వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటు-న్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఘీభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# కుంటాలలో భూ భారతిపై సదస్సు




జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గోల్నాక డివిజన్ నెహ్రూ నగర్ లో జిహెచ్ఎంసి ఏంటామాలజీ విభాగం ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. దోమ కాటు వల్ల ప్రభలే డెంగ్యూ వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హర్రస్ పెంట అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక, ఫీవర్ హాస్పిటల్ గోవర్ధన్ రెడ్డి, డిహెచ్ఎం విమల, ఈఎఫ్ఏ పి. వెంకటయ్య, సూపర్వైజర్ ఫీల్డ్ వర్కర్స్ బొడ్డుపల్లి కిషన్, పోతురు కళ్యాణ్ బాబు, పి.అశోక్, ఇబ్రహీం, ఉపేందర్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మే 16(నిఘా న్యూస్):

## బైంసాలో మంత్రులకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు



**లోకేశ్వరం, మే 16 (నిఘా న్యూస్):** భైంసా టౌన్‌లోని పార్టీ బైపాస్ రోడ్డులో హెలికాప్టర్‌లో వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్, ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క కిమాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన ముధోల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు భోస్లె నారాయణ్ పటేల్, ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు, మాజీ ఎమ్మెల్యే విట్ట రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్రావు పటేల్, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ ఓం ప్రకాష్ లడ్డ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, మాజీ ఎంపీపీ భోజనం పటేల్, మాజీ ఎంపీపీ చంద్రకాంత్,మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, గంగా రెడ్డి, మండలాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమల వ్యాప్తిని అరికడుదాం

### ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌశీల్య రాణి



**ఉప్పల్, మే 16 (నిఘా న్యూస్):** ప్రపంచ డెంగీ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్.సౌశీల్య రాణి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌసల్య రాణి మాట్లాడుతూ మాట్లాడుతూ విష జ్వరాల బారినపడిన రోగులు డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకొని ఏరియా వైద్యశాలలో వైద్యుల సేవలను పొందాలని సూచించారు. వ్యాధి నిర్మూలనకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త ఉండాలని సూచించారు. నీళ్లు నిలవకుండా చూడాలని ప్రతి ఫ్రైడే డ్రై డే గా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహేష్ గౌడ్, సూపర్వైజర్లు భోగ ప్రకాష్, పండరయ్య, ప్రమీల ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలి

### డాక్టర్ హేమంత్ కుమార్



**వికారాబాద్, మే 16 (నిఘా న్యూస్):** దోమ కాటు వలన డెంగ్యూ వ్యాధితో పాటు తదితర వ్యాధులు సంక్రమిస్తాయని డాక్టర్ హేమంత్ కుమార్ వెల్లడించారు. బొంబరస్పేట్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నుంచి జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకుని డాక్టర్ హేమంత్ కుమార్, కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్ పకీరప్ప ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమల నివారణకు ప్రజలలో అవగాహన అవసరమని వివరించారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలం త్వరలో ప్రారంభమవుతుంది కావున దోమల నివారణను అనుసరించి ఇప్పటి నుండే చర్యలు చేపట్టడం మొదలు పెట్టాలని ప్రజలతో కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్. పి హర్ష, ఆరోగ్య బోధకులు రాజేశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు పుష్పలత, శ్రీలత, కవిత, షాహిద బేగం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క



**లోకేశ్వరం, మే16 (నిఘా న్యూస్):** రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసు కొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతిలో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్‌లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు.

ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3,500ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు.అంబేడ్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు.నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు.సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి,నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈచట్టాన్నిరూపొందించామన్నారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు.ఈ సందర్భంగా పరిష్కరించిన భూ దరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్,మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు కేంద్ర పథకాలు ప్రతి ఇంటికి చేరాలి




**సిద్దిపేట, మే 16 (నిఘా న్యూస్):** విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యతగా బావించే దిశగా ముందుకు తీసుకు పోవలసిన బాధ్యత మన అందరిపై ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా, జిల్లా సంయుక్త సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అధికారులతో కలిసి, దిశా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశనికి ముఖ్య అతిధులుగా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చెందే దిశలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు తీసుకు పోయేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. విద్యాభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలోని గ్రామాల ప్రజలకు తెలిసేవిదంగా అవగాహనా కలిపించుటలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ఒక సామాజిక బాధ్యతగా తీసుకొవాలని అన్నారు. అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు విద్యాభివృద్ధితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కూడా అవగాహన కల్పించి అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు.అంతేకాకుండా మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికి త్వరగా సబ్సిడీ రుణాన్ని అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి. ఎంఎల్సీలు సి. అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలతో ఏపీవో సమావేశం

### మూడు వందల జాబ్ కార్డులు ఉంటే వంద మంది కూడా రావడం లేదు

**నారాయణపేట, మే 16 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ మండల కేంద్రంలోని కాచ్ వార్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏపీవో సత్య ప్రకాష్ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏపీవో సత్య ప్రకాష్ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కూలీలకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డులు 300 వ ఉన్నప్పటికీ 100 మంది కూడా సకాలంలో పనికి రావడం లేదు కూలీలు ఉదయం ఆరు గంటల నుంచి ఉదయం 11 గంటలకు లోపలి పని ముగించుకొని వెళ్లవచ్చు సూచించారు. ఇట్ ఇస్ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి టెక్నికల్ అసిస్టెంట్ ఈజీఎస్ కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

### పనులు ప్రారంభించిన కుడా చైర్మన్ రూపానంద రెడ్డి ఎమ్మెల్యే అరవ శ్రీధర్



**రైల్వేకోడూరు, మే 16 (నిఘా న్యూస్):** కోడూరు మండలంలోని ఉప్పరపల్లి, దిగవ హరిజనవాడ, ఏగువ హరిజనవాడ, మారవారిపల్లి గ్రామాల్లో పెరుగుతున్న విద్యుత్ వినియోగ భారాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల వసతి కోసం ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.50లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా 100కేవి సామర్థ్యం గల 5ట్రాన్స్‌ఫార్మర్లు 80కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమనికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఇద్దరు నాయకులకు ఘన స్వాగతం పలికారు.ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన ముక్కా రూపానంద రెడ్డి , వారి సమస్యలు, అభ్యర్థనలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల మేరకు మౌలిక సదుపాయాలను అందించడం మా బాధ్యత. విద్యుత్, రోడ్లు, తాగునీరు వంటి ప్రాథమిక వసతులపై ప్రత్యేక దృష్టితో ప్రభుత్వం పనిచేస్తోంది. కోడూరు నియోజకవర్గాన్ని ప్రతి గ్రామానికీ అభివృద్ధి చేకూరేలా మారుస్తాం అని పేర్కొన్నారు.ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికీ విద్యుత్ అందించడమే మా లక్ష్యం. గ్రామాల అభివృద్ధే మా ధ్యేయం. ప్రజల సహకారంతో అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతంగా అమలు చేస్తాం అని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమం ద్వారా తమ గ్రామాల్లో వెలుగులు నింపుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమినేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో జాతీయ డెంగ్యూ దినోత్సవం

### దోమల నిర్మూలన తోనే ఆరోగ్యాలు పదిలం



**అశ్వారావుపేట, మే 16 (నిఘా న్యూస్):** డెంగ్యూ వ్యాధి నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని డా.రాందాస్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సంధర్భంగా వినాయకపురం పీహెచ్సి వైద్యాధికారి డా.రాందాస్ తన సిబ్బందిచే అశ్వారావుపేట నందు డెంగీ అవగాహన ర్యాలీ నిర్వహించటం జరిగింది.ప్రతి ఏటా అనేక మంది ప్రజలు డెంగీ వ్యాధి భారిన పడి చాలా రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారు.అందువల్ల ముందస్తుగా డెంగీపై ప్రజలకు అవగాహన కోసం ఈ ర్యాలీ నిర్వహించారు. ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని,ప్రతి శుక్ర, మంగళ వారాల్లో డ్రై డే పాటించాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రాంగా ఉంచుకోవాలని, ఎటువంటి అనారోగ్యం వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారినీ సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఎస్‌యు ఓ వెంకటేశ్వర రావు, డిపిఎం ఓ మోహన్, హెచ్‌వి లు దుర్గమ్మ, బేబీ, ఏఎన్ఎంలు, హెచ్ఏలు, ఎంఎల్‌హెచ్‌పి లు, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

## నారాయణపేట నుండి హజ్ యాత్రికుల బృందం ప్రయాణం

- హజ్ యాత్రను ప్రారంభించిన జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హక్,
- నారాయణపేట మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఏ. రషీద్



**నారాయణపేట, మే 16 (నిఘా న్యూస్):** నారాయణపేట మున్సిపాలిటీలోని హజ్ యాత్రికుల తొలి బృందం మొత్తం 11 మంది యాత్రికులతో కూడి, తల్బియా మంత్రోచ్చారణల మధ్య స్థానిక తకీ బాబా దర్గా ప్రాంగణం నుండి హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ తొలి బృందానికి నారాయణపేట జిల్లా అడిషనల్ ఎస్పీ రియాజ్ ఉల్ హక్, నారాయణపేట మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఏ. రషీద్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. తదుపరి, తకీ బాబా దర్గాలో హజ్ యాత్రికుల గౌరవార్థంగా అభినందన సభ జరిగింది. ఈ సభలో దర్గా సజ్జాదానశీన్ హజ్రత్ సయ్యద్ షా గియాస్‌ఉద్దీన్ కాద్రీ హజ్ యాత్రికులు నారాయణపేట హజ్ సొసైటీ సభ్యులను శాలువాలు కప్పి, పూలమాలతో సత్కరించారు. అనంతరం, కాంగ్రెస్ పార్టీ తరపున కుంభం శివకుమార్ రెడ్డి కూడా హజ్ యాత్రికులను అభినందించారు. ఈ సందర్భంగా మౌలానా షఫాత్ అలీ నిజామీ, మౌలానా ఫారూక్ బిన్ మఖాషిన్ నిజామీ హజ్ యాత్ర విశేషాలు, ఆచారాలను వివరించారు. అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్, శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ హజ్ యాత్రికులు మక్కా మదీనాలలో నారాయణపేట ప్రాంత శాంతి, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని కోరారు. మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.ఏ.రషీద్ నారాయణపేట యాత్రికులకు శుభాకాంక్షలు తెలియజేసి, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, నారాయణపేట అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో మహ్మద్ నవాజ్ మూసా, అమీరుద్దీన్ అడ్వొకేట్ (హజ్ సొసైటీ అధ్యక్షుడు), అబ్దుల్ సలీం అడ్వొకేట్, మహ్మద్ రఫీక్ చాంద్, ముజాహిద్ సిద్దీకి, మహ్మద్ ఇజాజ్ హుసేన్, తాజుద్దీన్ టంగ్లీ, మహ్మద్ రియాజ్ రంగ్‌రేజ్, సర్ఫరాజ్ హుసేన్, మహ్మద్ సలీం, జాకిర్ హజారీ, మహ్మూద్ ఖురేషీ, మహ్మద్ తక్కీ మొయజ్జిన్, డాక్టర్ యూసఫ్ తాజ్, ఆర్టీవో బోర్డు సభ్యుడు రాజేశ్, సతీష్ గౌడ్ అడ్వొకేట్, సుధాకర్ ఇతరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సదావకాశం

### మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి



**మనోహరాబాద్, మే 16 (నిఘా న్యూస్):** రేషన్ కార్డులో మార్పులు చేర్పులకు సదవకాశము ప్రభుత్వం కల్పించిందని మనోహరాబాద్ ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ అవకాశాన్ని మనోహరాబాద్ మండలం లోని వివిధ గ్రామాల రేషన్ కార్డు దారులు క్రొత్త పేర్లను నమోదు చేసుకునే అవకాశంతో పాటు తప్పుగా ఉన్న ఉన్న పేర్లను సరి చేసుకోవాలని ఇంకా రేషన్ కార్డుల్లో ఎలాంటి సమస్య ఉన్న సరి చేసుకోవాల్సిందిగా ఈ సందర్భంగా తెలిపారు.

# జూలై 9న సమ్మెకు అంగన్వాడీల పిలుపు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ



**తిరుపతి, మే 16(నిఘా న్యూస్):** రాష్ట్రంలోని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారం కై రాష్ట్రవ్యాప్తంగా జూలై 9 వ తేదీన ఒకరోజు సమ్మె చేయనున్నామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. సుబ్బరావమ్మ ప్రకటించారు. తిరుపతి యశోదా నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో అంగన్వాడీల రాష్ట్ర తరగతులను సుబ్బారావమ్మ శుక్రవారం ప్రారంభించారు. తరగతులకు రాష్ట్ర కోశాధికారి ఎస్ వాణిశ్రీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావమ్మ ప్రసంగిస్తూ వేతనాల పెంపుకై గత ఏడాది 42రోజులపాటు అంగన్వాడీలు పెద్ద ఎత్తున సమ్మె చేశారని వైసీపీ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సహకరించలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వాధికారులు, మంత్రులతో చర్చించిన పిదప ఏడు జీవోలను విడుదల చేశారని తెలిపారు. స్వల్ప సమస్యలను పరిష్కరించడానికి జీవోలను విడుదల చేశారని, ప్రధాన సమస్య వేతనాల పెంపుపై ఇప్పటివరకు జీవో విడుదల చేయకపోవడం సరైనది కాదని ఆమె అన్నారు. జూలై 9లోపు అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వానికి సుబ్బరావమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి అంగన్వాడీలకు రాజకీయ పరిస్థితులను వివరించారు. శుక్రవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కేఎన్ఎన్ ప్రసాదరావు,సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యంలు యుద్ధం తదనంతర పరిణామాలు, శాస్త్రీయ ఆలోచనా విధానం తదితర అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నేతలు లక్ష్మీదేవమ్మ, రాజేశ్వరి, ఇంద్రాణి, హైమావతి, సౌజన్య, రేవతి, నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

#### రాజ్యసభ సభ్యులు రహీం సంఘీభావం..

అంగన్వాడి వర్కర్స్ నిర్వహిస్తున్న రాష్ట్ర తరగతులకు రాజ్యసభ సభ్యులు ఏ ఏ రహీం సంఘీభావం ప్రకటించారు. ఏఐవైఎఫ్ అఖిలభారత మహాసభలలో పాల్గొనడానికి తిరుపతికి విచ్చేసిన రహీం అంగన్వాడి తరగతుల్లో పాల్గొంటున్న సిఐటియు కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశంలో బాలల వికాసానికి, పౌష్టిక ఆహారం అందించడానికి అంగన్వాడీలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. రాజ్యసభ సభ్యునిగా తాను పలుమార్లు స్కీమ్ వర్కర్ల సమస్యలపై ప్రసంగాలు చేశానని పలు పోరాటాలలో ప్రత్యక్షంగా పాల్గొని మద్దతును ప్రకటించానని, డివైఎఫ్ఐ వంటి యువజన సంఘానికి అఖిలభారత అధ్యక్షుడుగా ఉన్న తాను, తమ సంఘం అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో సహకరిస్తున్నారని సిఐటియు జల ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు.

## గణితంలో గంగాధర్‌కు గౌరవ డాక్టరేట్



**కోరుట్ల, మే 16 (నిఘా న్యూస్):** కోరుట్ల పట్టణం భీముని దుబ్బ చెందిన గంగాధర్ కీ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ జేఎన్టీయూహెచ్ గణిత శాస్త్రంలో డాక్టరేట్ ప్రకటించింది. డాక్టర్ కే శరత్ బాబు మరియు డాక్టర్ వి శ్రీనివాస్ కుమార్ ల పర్యవేక్షణలో గణితంలో న్యూమరాలికల్ అనరాసిస్ ఆఫ్ హిట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఇన్ ఎంహెచ్ డి నానో ఫ్లూరీడ్ ఫ్లోస్ అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత వ్యాసానికి జేఎన్టీయూ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ మ్యాథమెటిక్స్ అవార్డును ఆయనకు అందజేశారు.ప్రస్తుతం హైదరాబాదులో గంగాధర్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా గంగాధర్ కీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, అధ్యాపకులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

## రాజకీయ జోక్యంతో పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు

### బీఆర్ఎస్ నేత గౌసుద్దీన్



**కారేపల్లి, మే 16( నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాల అమలులో రాజకీయ జోక్యం పెరిగి అర్హులకు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ విమర్శించారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలులో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల అమలును అందరికి అమలు చేసి చూపిందన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టగానే రుణమాఫీ, రైతు బంధు ఎగవేశారన్నారు. రేషన్ కార్డులు, ఇండ్లు ఇస్తామని వాటిని ఎంపికల పేరుతోకాలయాపన చేస్తున్నారన్నారు. పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, పైరవీ కారులకు తప్ప నిజమైన అర్హులకు అందటం లేదని క్షేత్రస్థాయిలో విచారణ చేస్తే తెలుస్తుందన్నారు. పారదర్శకంగా ప్రజాపాలన గ్రామసభలలో అర్హుల ఎంపిక చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలకు పెత్తనం ఇచ్చి ఎంపికను రాజకీయం చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలననో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామసభలో పెట్టి నిజమైన లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి పేదల అండగా నిలిచిదని గుర్తుచేశారు. అర్హత కలిగిన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. పథకాలు పక్కదారి పట్టితే ప్రజలు తిరగబడే రోజులు వస్తున్నాయని హెచ్చరించారు.

## మారణాయుధాలతో సంచరిస్తున్న పాత నేరస్తుడి అరెస్టు



**అంబర్‌పేట, మే 16(నిఘా న్యూస్):** మారణాయుధాలతో సంచరిస్తున్న పాత నేరస్తుడిని అంబర్ పేట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా అతని వద్దనుండి పోలీసులు ఒక కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అతనిపై పలు కేసులు ఉండడంతో పోలీసులు రౌడీ షీట్ ఓపెన్ చేశారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ హాఫీస్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గోల్నాక లాల్ బాగ్ కు చెందిన మహమ్మద్ నవాజ్(25) ఆటో డ్రైవర్. గత నెల ఏప్రిల్ 23వ తేదీన మధ్యాహ్నం లాల్ బాగ్ ఏరియాలో నయాబ్ అనే వ్యక్తిని కత్తితో బెదిరించి, కొట్టి అతని నుంచి రూ. 2,200 గుంజుకున్నాడు. పరారయ్యాడు. అప్పుడు అతనిపై అంబర్ పేట పోలీసులు రాబరీ కేసు నమోదు చేశారు. అప్పటినుంచి పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈనెల 15వ తేదీ గురువారం రాత్రి కత్తి పట్టుకొని అలీ కేఫ్ చౌరస్తాలో తిరుగుతున్నారని సమాచారం మేరకు పోలీసులు అతని పట్టుకొని అరెస్టు చేశారు. అతని నుంచి ఒక కత్తిని స్వాధీనం చేసుకొని రిమాండ్ కు పంపించారు. ఇంతకుముందే అతనిపై కొట్లాట కేసులు, ఆర్మ్స్ యాక్ట్ కేసులు, రాబరీ కేసులు ఉండడంతో రౌడీ షీట్ కూడా ఓపెన్ చేసినట్లు డిఐ తెలిపారు.

## రెన్యూ పునరుత్పాదక... ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ

- ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్
- లోకేష్ ను అభినందించిన ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు



**చిత్తూరు, మే16 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ పాలసీ హరిత విప్లవానికి బ్లూ ప్రింట్ అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని. రాయలసీమలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. రెన్యూ పునరుత్పాదక ఇంధన కాంప్లెక్స్ ఏర్పాటుతో సీమకు మహర్దశ పట్టనుందని పేర్కొన్నారు. అనంతపురం జిల్లా, గుంతకల్లు నియోజకవర్గం, బేతపల్లిలో 22 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్ కు శుక్రవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు శంకుస్థాపన చేసిన నేపథ్యంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అంతే కాకుండా లోకేష్ బాబుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఉత్పత్తి అయ్యే ప్రతి మెగావాట్ విద్యుత్ ప్రపంచానికి ఒక సందేశం ఇస్తుందని, భారతదేశాన్ని ముందుండి నడిపించే శక్తిరథానికి ఆంధ్రప్రదేశ్ సారథ్యం వహిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేయడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందనీ, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేస్తుందని ఆయన తెలిపారు.

# జీవ పౌల్ట్రీ ఫార్మ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల





**బచ్చన్నపేట, మే16 (నిఘా న్యూస్):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామంలో జీవ పౌల్ట్రీ ఫార్మ్ ను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను జీవ పౌల్ట్రీ ఫారం యజమానులు నరేష్ కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు వారి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ప్రత్యేకమైన వేషాధారణతో కూడుకున్న బ్యాండు వాయిద్యాల మధ్య ఘనస్వాగతం పలికారు. అనంతరం జీవ పౌల్ట్రీ ఫార్మ్ ప్రారంభించి పరిశీలించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగం అని కాకుండా వ్యాపారంగానే ఉద్యోగాన్ని గుర్తుంచుకొని ముందుకు తీసుకెళ్లి, పౌల్ట్రీ ఫార్మ్‌తో ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు అనంతరం నారాయణపురం గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానించారు.

# జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

### వీధి కుక్కలతో ప్రజలకు రక్షణ కల్పించే దిశగా చర్యలు



**షాద్‌నగర్, మే 16(నిఘా న్యూస్):** పట్టణంలో గత కొంతకాలంగా వీధి కుక్కల బారిన పడి ఎంతోమంది గాయపడడం, కాలనీలో ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ విచ్చలవిడిగా కరుస్తున్న వీధి కుక్కల భారి నుండి కాపాడడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటి నియంత్రణ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఫరూక్ నగర్ బొబ్బిలి చెరువు శివారులో జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లాంచనంగా ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టెరిలైజేషన్ కార్యక్రమానికి సంబంధించి సంబంధిత డాక్టర్ కుక్కలకు చేసే విసక్తిని ఆపరేషన్ గురించి కులంకుశంగా వివరించారు. వాటి పునరుత్పత్తికి సంబంధించి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుందని తర్వాత వాటిని సురక్షితంగా విడిచిపెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి,జ్బుమద్ ఖాన్, ఇబ్రహీం, కొప్పునూరి ప్రవీణ్, తుపాకుల శేఖర్, సీతారాం, మాధువలు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం




### ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి.విజయలక్ష్మి

**షాద్‌నగర్, మే 16(నిఘా న్యూస్):** ప్రజల ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు దోమలని అవి పుడితే ఎంతటి వారైనా అనేక వ్యాధులకు గురికాక తప్పదని అందుకే దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఫరూక్ నగర్ గాంధీ బొమ్మ చౌరస్థా వరకు నిర్వహించిన ర్యాలీనీ డాక్టర్ వి విజయలక్ష్మి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు డెంగ్యూ దినోత్సవ నివారణ నినాదాలను చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ దోమలు పుట్టకుండా చూద్దాం – దోమలు కుట్టకుండా చూద్దాం అనే నినాదాన్ని తీసుకు వచ్చారు. ప్రతి శుక్రవారం –డ్రైడే గా పాటిద్దాం అని కోరారు. అదే విధంగా దోమల వ్యాప్తిని అరికట్టడానికి ప్రజలు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులని, దోమల ద్వారా డెంగ్యూ మలేరియా ఫైలేరియా చికెన్ గనియా మెదడువాపు వ్యాధులు వస్తాయని తెలియజేశారు. మన ఇల్లు పరిసర ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిలో అనా పిలస్ దోమ, క్యూలెక్స్ దోమ, ఏడిస్ దోమ అజ్మీరస్ దోమలు పెరుగుతాయి అని వివరించారు. డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కుట్టడం వల్ల వస్తుందని తెలియజేశారు. డెంగ్యూ వ్యాధి చికెన్ గన్యాకంటే శరీరంలోనీ ఎక్కువ శక్తిని హరింప చేస్తుందని చెప్పారు. డెంగ్యూ వ్యాధి సరైన సమయంలో చికిత్స చేయించుకోనట్లయితే మనిషి చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. వ్యాధి వచ్చిన 50మందిలో ఒకరు చనిపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. దోమలు ఇండ్ల పరిసరాలలో నిల్వ ఉండే నీళ్లలో పెరుగుతాయని, ఈ దోమలు పగటిపూట కుడుతాయని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యాధి వచ్చిన వారిలో తీవ్రమైన జ్వరము, శరీరం పైన ఎర్రని దద్దులు, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి మరియు జలుబు పంటి లక్షణాలు కనిపిస్తాయని హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు తెలియజేశారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నవారు దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గాని లేదా ప్రభుత్వ ఆసుపత్రికి గాని వెళ్లి వ్యాధి పరీక్షలు చేయించుకుని, చికిత్స చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ , డాక్టర్ సంధ్య, డాక్టర్ బిందు, డాక్టర్ ఉష, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని బాటసింగారం గ్రామములో శుక్రవారం మన ఊరు మన బడి కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో హై స్కూల్ హెచ్.ఎం యాదగిరి, ప్రైమరిస్కూల్ హెచ్.ఎం.సంతోష, పాఠశాల ఉపాధ్యాయులు పుష్ప, పార్వతి, శ్రీలత, ప్రతాప్, శోభా రాణి, ఉష రాణి, గ్రామ పెద్దలు గౌరీశంకర్, మాజీ వార్డ్ సభ్యులు వెంకటేష్, ధర్నామోని గోపి, గడ్డం నవీన్ పాల్గొన్నారు.
**– అబ్దుల్లాపూర్‌మెట్, మే 16(నిఘా న్యూస్):**

## కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



**మనోహరాబాద్, మే 16 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కార్యాలయంలో శుక్రవారం మనోహరాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 31మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీతో పాటు పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడపిల్లల కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్తుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి చెందిన ఆడ బిడ్డకు చేదోడు వాదోడుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి. నర్సారెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి, ఎమ్మార్వో. చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ర్యాకల కృష్ణ గౌడ్, ఫ్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, పాండు, రాజిరెడ్డి, వెంకటేష్, అశోక్, సాయిలు, కొమురెల్లి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించిన వైద్యులు



**మనోహరాబాద్, మే 16 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది మనోహరాబాద్ లోని పలు విధులగుండా తిరుగుతూ సీజనల్ కాలపు డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా వీధుల్లో గృహాల సమీపంలో గుంతలు ఏర్పడకుండా చూసుకోవాలని, ఒకవేళ గుంతలు ఉన్న వర్షపు నీరు నిలవకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాలలో తినుబండారాలపై ఈగలు దోమలు వాలకుండా ఆహార పదార్థాలను భద్ర పరుచుకోవాలని ముఖ్యంగా వర్షాకాలంలో సర్ది, జ్వరం లాంటివి వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఇందులో వైద్యులు తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సీఎం : ఐద్వా



**కారేపల్లి, మే16 (నిఘా న్యూస్):** విదేశీ మహిళల మెప్పుకోసం సీఎం రేవంత్‌రెడ్డి స్వరాష్ట్ర మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ఐద్వా కారేపల్లి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో జరిగిన ఐద్వా మండలకమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అందగత్తెల పోటీదారులు గుడిలోకి వెళ్ళటానికి రాష్ట్ర మహిళలచేత కాళ్లు కడిగించటం, కాళ్లు తుడిపించటం అవివేకమన్నారు. ఎక్కడ లేని కాళ్లు కడిగించే సంప్రదాయాన్ని తమ మెప్పుకోసం చేయించారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళాకు వచ్చిందన్న ముఖ్యమంత్రి ప్రపంచసుందరి పోటీలు అట్టహాసంగా చేయటానికి ఎక్కడినుంచి నిధులు వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల అందాన్ని అంగడి సరుకుగా మార్చిన పెట్టుబడిదారి వర్గానికి సీఎం వత్తాసు పలుకుతూ భారతీయ సాంస్కృతిని మహిళలను కించపరస్తున్నారన్నారు. రాష్ట్ర మహిళలకు సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఐద్వా నాయకురాళ్లు సూరబాక ధనమ్మ, కరపటి రాంబాయి, వరలక్ష్మి, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న బాబును పరామర్శించిన మాజీ జడ్పీటిసి విశాల



**షాద్‌నగర్, మే 16 (నిఘా న్యూస్):** ఇటీవల డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు కుమారుడు డాక్టర్ మహర్షి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన నేపథ్యంలో, మాజీ జడ్పీటిసి, రంగారెడ్డి జిల్లా శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ తాండ్ర విశాల వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఇలాంటి దుఃఖదాయక ఘటనలు మనసును కలచివేస్తాయి. మనం కలసి సమాజంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన పెంచాలి. క్షణికావేశంలో తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. ప్రతి ఒక్కరూ ధైర్యంగా పరిస్థితులను ఎదుర్కొనేలా మనం తోడ్పడాలి” అని సూచించారు. బాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చిలుకానగర్, మే 16 (నిఘా న్యూస్):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 17వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీర రెడ్డి కాలనీ, ఇందిరా నగర్, జ్యోతి నగర్, అన్నపూర్ణ కాలనీ, కమల నగర్, సీసీఎంబి కాలనీ, కాకతీయ కలానగర్ ఆ సమయంలో ఆయా కాలనీలలో విద్యుత్ సరఫ ఉండదని తెలిపారు. అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈస్ట్ బాలాజీ హిల్స్,బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ, ఈదయ్య నగర్,సూర్య హిల్స్,న్యూ రాంనగర్ ఎంసీడోవెల్ కాలనీ,న్యూ హేమ నగర్, కుమ్మరికుంట, ఆదర్శ నగర్ తదితర కాలనీలో విద్యుత్ సరఫరా ఉండదని ఏ. ఈ వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

## కనీస జాగ్రత్తలు తీసుకోకుండా రోడ్డు మరమ్మతులు



**అంబర్‌పేట, మే 16(నిఘా న్యూస్):** అంబర్‌పేట సెంట్రల్ పోలీస్ లైన్స్ రోడ్ లో కనీస జాగ్రత్తలు తీసుకోకుండా జిహెచ్ఎంసి సిబ్బంది రోడ్డు మరమ్మతు పనులు చేపడుతూ ప్రమాదాలకు కారణమవు తున్నారు. ఇటీవల అంబర్ పేట శ్రీరమణ చౌరస్తా నుండి సిపిఎల్ వరకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో వరద నీటి కాలువ పనులను చేపట్టారు. దీనికోసం ఇక్కడి రోడ్డును తవ్వి పైప్ లైన్ వేశారు. పైప్ లైన్ పనులు పూర్తయిన గత రెండు నెలలుగా రోడ్డుకు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో గోతుల్లో పడి పలువురు వాహనదారులు తీవ్ర గాయాల పాలయ్యారు. దీనిపై పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు రోడ్డు మరమ్మతులకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ శుక్రవారం ఇక్కడి రోడ్డుకు మరమ్మతులు చేసేందుకుగాను మట్టిని తొలగించారు. అయితే ప్రధాన రహదారి పక్కన కనీస జాగ్రత్తలు తీసుకోకుండా, ఇలాంటి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ పనులను ప్రారంభించాడు. ఇదే ప్రాంతంలోని జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్ లోకి వెళ్లే దారిలో కూడా మరమ్మతుల్లో భాగంగా గోతులు తీశారు. ప్రస్తుతం స్విమ్మింగ్ పూల్ కు పెద్ద సంఖ్యలో ప్రజలు వాహనాలపై వస్తుండడం, గేటు ముందు ఉన్న గోతులు కనిపించక వాహనాలు అందులో పడ్డాయి. సాయంత్రం ప్రాంతంలో కారు నడుపుతూ సిమ్మింగ్ ఫుల్ లోకి వెళ్లేందుకు అక్కడికి వచ్చిన వచ్చిన ఓ సీనియర్ సిటిజన్ కు గోతులు కనిపించలేదు. దీంతో వేగంగా వచ్చిన కారు గోతిలో పడింది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సేవాలాల్ తండాలో బడిబాట ప్రారంభం



**ముస్తాబాద్, మే 16(నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా ఆవరణ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాల కొంత కాలంగా విద్యార్థులు లేక మూత పడడం జరిగింది. వివరాల్లోకి వెళితే ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో రాణించాలంటే కార్పోరేట్ స్థాయి పాఠశాలల్లో చదవాలనే కోరికతో తమ పిల్లలను ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివించడం జరుగుతుంది. అందుచేత గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు లేక మూత పడుతున్నాయి. అయితే దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు కూడా ప్రాథమిక దశ నుంచి ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీష్ మీడియంను ప్రారంభించారు. పేద కుటుంబాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వం. ఇందులో భాగంగానే కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలను పున: ప్రారంభించేందుకు విద్యార్థుల ఇంటింటికి తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మీ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మా వంతు కృషి చేస్తామని, అందుకు మాకు సహకారం అందించాలని తల్లిదండ్రులను ఉపాధ్యాయుడు దేవరాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవరాజు, మాజీ ఉప సర్పంచ్ దాసరి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ మున్నా, కట్ల ప్రశాంత్, వేణు, మీనా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సబితా రెడ్డితోనే జల్పల్లిలో అభివృద్ధి సాధ్యమైంది

**మహేశ్వరం, మే 16(నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి స్పష్టమైన నిదర్శనమని. జల్పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీల కంటే వెనుకబడిన మున్సిపాలిటీ ఏదైనా ఉన్నదంటే అది జల్పల్లి మున్సిపాలిటీ అన్నారు. అటువంటి మున్సిపాలిటీని బీ ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 200 కోట్ల వ్యయంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను లక్షల లీటర్ల సామర్థ్యంతో వాటర్ ట్యాంక్ ల నిర్మాణంతో మున్సిపాలిటీ లోని ప్రతి ఇంటికి మంచినీటి నల్ల కనెక్షన్ల ఇవ్వడం ద్వారా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిష్కరించారన్నారు. ప్రతి వార్డులో బస్తీ దవాఖానలు, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్ట్రీట్ లైటింగ్, పార్కుల నిర్మాణం వంటి పనులు పూర్తి చేయించారన్నారు. అన్న సుమారు 15 కోట్లతో శాశ్వత మురుగు సమస్య పరిష్కారం కోసం డ్రీం సిటీ ,గ్రీన్ సిటీల లో బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులు అమోఘన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, వారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. విఫలమై అభివృద్ధి పనులు చేయలేక ఏమి మాట్లాడాలో తెలియక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతో అభివృద్ధి జరిగినా జరగలేదని నిందలు వేస్తున్నారన్నారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కానించి మున్సిపాలిటీలో 20 శాతం అభివృద్ధి పనులు కూడా చేయలేదని



విమర్శించారు. ఇటువంటి నాయకులా సబితా ఇంద్రారెడ్డిని విమర్శించేది అని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేయని కాంగ్రెస్ నాయకులను ప్రజలే కాలనీ, బస్తీలలో తిరగనివ్వరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, వారు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. విఫలమై అభివృద్ధి పనులు చేయలేక ఏమి మాట్లాడాలో తెలియక కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనంతో అభివృద్ధి జరిగినా జరగలేదని నిందలు వేస్తున్నారన్నారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కానించి మున్సిపాలిటీలో 20శాతం అభివృద్ధి పనులు కూడా చేయలేదని విమర్శించారు. ఇటువంటి నాయకులా సబితా ఇంద్రారెడ్డిని విమర్శించేది అని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేయని కాంగ్రెస్ నాయకులను ప్రజలే కాలనీ, బస్తీలలో తిరగనివ్వరని హెచ్చరించారు.

# మట్టి పాలు అవుతున్న గోదావరి జలాలు

వలిగొండ, మే 16(నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విధుల పట్ల అలసత్వంగా వ్యవహరిస్తూ గోదావరి జలాల పైపు పగిలి 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారుతున్న పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహా లు డిమాండ్ చేశారు. గత 15రోజులుగా గోదావరి జలాలకు సంబంధించిన పైపులైను పగిలి పాత ఎంఆర్ఓ కార్యాలయానికి వెళ్లే రోడ్డు మార్గంలో (గోద బిక్షపతి ఇంటి వద్ద) వృధాగా రోడ్డుపై పారుతున్న గోదావరి జిల్లాల పైప్ లైన్ లీకేజీని పరిశీలించి నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ 15 రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారుతున్న అధికారులు పట్టించుకోకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శమని వెంటనే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 37 గ్రామపంచాయతీలు ఉన్న మండలంలోని కృష్ణా గోదావరి జలాలకు చెందిన మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు ఏర్పడ్డాయని వారు ఎక్కడ ఉంటారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో అందుబాటులో ఉండాలని లేని పక్షంలో ఆందోళన నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడతాయని హెచ్చరించారు పై స్థాయి జిల్లా అధికారులు చూసి చూడనట్టు ఉదాసీనంగా వ్యవహరించకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, కాలనీ వాసులు,మునుకుంట్ల



ధనుంజయ్య, కీర్తి రమేష్, మాజీ వార్డు సభ్యులు బత్తిని శేఖర్, కొండూరు పాండు, పోలేపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు మంత్రిసహకారం




### కూటమి ప్రభుత్వానికి కురబల కృతజ్ఞతలు
### కురువ సంఘం జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప

**తిరుపతి, మే 16 (నిఘా న్యూస్):** తిరుపతిలో భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటుకు సహకరించిన కూటమి ప్రభుత్వానికి కురబ కురుమ కురవ కులస్తుల కృతజ్ఞతలు తెలుపుతున్నామని సంఘం జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో శుక్రవారం సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తిరుపతి ప్రజల చిరకాల కోరికగా ఉన్న కనకదాసు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తిరుపతి ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. అలాగే ఈ విగ్రహ ఏర్పాటుకై కీలకపాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు కు జిల్లా కలెక్టర్ వెంకటేష్ నగర కమిషనర్ మౌర్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విగ్రహ ఏర్పాటుకు మంత్రి సవితమ్మ తండ్రి మాజీ మంత్రి మాజీ ఎంపీ సంజీవరెడ్డి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థంగా ఎనిమిదిన్నర అడుగుల భారీ విగ్రహాన్ని తమ సొంత నిధులతో విరాళంగా అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మంగి రెడ్డప్ప , ఉపాధ్యక్షు లు కొల్లి రెడ్డి కుమార్ , లైన్ నాగేశ్వరరావు ,కార్యదర్శి వెంకటప్ప జిల్లా యువత అధ్యక్షులు రుయా వర్కింగ్ ప్రెసిడెంట్ మధుగిరి నాగసుబ్బయ్య మస్తురి రెడ్డి శేఖర్ మంగిరి మోహన్ రఘురాం గుండ్లూరు శీను తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధిని సమూలంగా నిర్మూలిద్దాం

**జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**రాజేంద్రనగర్, మే 16(నిఘా న్యూస్):** దోమల వల్ల వచ్చే డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన నివాసం వద్ద నుండి శివాజీ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి




పరిసరాలలో ఇంటి లోపల మంచినీటి నిల్వలపై తప్పకుండా మూతలు పెట్టాలని దానివల్ల దోమలు ఉత్పత్తిని అరకట్ట వచ్చావని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం మంచి నీటి పాత్రలను శుభ్రం చేయాలని, దోమ లార్వాను తీసివేయాలన్నారు. జ్వరం వస్తే వెంటనే ప్రభుత్వ దావాఖానాలను బస్తీ దావఖానాలను సంప్రదించాలన్నారు. అంతకు ముందు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు.

### ఎంటోమొలోజి సిబ్బంది మానవహారం..

ఇది ఇలా ఉండగా జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ పరిధిలోని చాంద్రాయణ గుట్ట సర్కిల్లో ఎంటోమొలజి సిబ్బంది మానవహారం నిర్వహించారు. అదేవిధంగా చార్మినార్ సర్కిల్ పరిధిలో ఎంటోమొలోజి సిబ్బంది చార్మినార్ నుండి గుల్జార్ హౌస్ వరకు ర్యాలీని నిర్వహించారు. సర్కిల్ మలక్ పేట్, సంతోష్ నగర్ లోను జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చార్మినార్ జోన్ సీనియర్ ఎంటోమొలోజిస్ట్ నామాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన సందేశం ప్రకారం ప్రతి నీటి నిల్వలను పరిశీలించి దోమలను నిర్మూలించి మూతలు పెట్టాలని అన్నారు. దీని ద్వారా డెంగ్యూ వ్యాధిని అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇందులో సుమారు 4 వందల మంది చార్మినార్ జోన్ పరిధిలోని అన్ని సర్కిల్ ల ఎంటోమొలోజీ సిబ్బంది తోపాటు హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా కార్యకర్తలు, మలేరియా సిబ్బంది,సూపర్ వైజర్లు,జగన్, లక్ష్మీనారాయణ, విశాల్,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జూన్ 2 నుండి హరితహారం మొక్కల పంపిణీ



**నిజాంపేట్, మే 16(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా శుక్రవారం నాడు నాగ్ధర్ గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలన చేసి అనంతరం ఎమ్మెస్ ఓ అనిల్ మాట్లాడుతూ నర్సరీ మొక్కలను పర్యవేక్షించి జూన్ రెండున నిజాంపేట్ మండల పరిధిలో హరితహారంలో పెంచిన మొక్కలు అన్ని పంచాయితీలో పంపిణీ చేయాలి. అలాగే మురికి కాలువలు మోరీలు శానిటేషన్ ఎప్పటికప్పుడు చేయాలని చెయ్యాలని పేర్కొన్నారు. ఊరు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే ఎస్సీ బీసీ కాలనీ తిరిగి సమ్మర్ వాటర్ ప్రాబ్లం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలం కాబట్టి నీళ్లు పొదుపుగా వాడుకోవాలని గ్రామ పంచాయతీ సెక్రెటరీకి సూచించారు. ఎంజిఎన్ఆర్ఎస్ ఉపాధి హామీ పని ఉదయం 7 నుండి పనులకు హాజరు కావాలని అలాగే వడదెబ్బ తగలకుండా ఉపాధి హామీ కూలీలు తొందరగా పని ముగించుకొని వెళ్లాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ సంగ్రామ్ గ్రామ పంచాయతీ సెక్రటరీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొలిమిగుండ్లకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రాక



**కొలిమిగుండ్ల, మే 16 (నిఘా న్యూస్):** నేడు కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తిరంగా యాత్రను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసిన భారత సైనిక దళాలకు సంఘీభావంగా నిర్వహిస్తున్న తిరంగా ర్యాలీలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కొలిమిగుండ్ల మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి శుక్రవారం నాడు తెలిపారు. కొలిమిగుండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో మైనార్టీ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు




భువనగిరి, మే 16 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భువనగిరిలో గల మైనారిటీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు ఫస్ట్ ఇయర్ నుండి సెకండ్ ఇయర్ వరకు ముస్లిం మైనారిటీ విద్యార్థుల నుండి స్పాట్ అడ్మిషన్లు జరుగుచున్నవి వివరాల కోసం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్ ఎదురుగా ఉన్న కేబీఆర్ కాలేజీలో మైనార్టీ గురుకుల పాఠశాలలో లో సంప్రదించాలని మైనార్టీ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపాల్ , ఆర్ ఎల్ సి గంద్ర శ్రీకాంత్ తెలిపారు వివరాలకుఈ సెల్, 7331170858 ను సంప్రదించగలరని ఆయన అన్నారు.

## రేపు నంద్యాలలో తిరంగా ర్యాలీ



**నంద్యాల, మే 16 (నిఘా న్యూస్):** పాకిస్థాన్ పై భారతదేశం జరిపిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైన నేపథ్యంలో యుద్ధంలో పాల్గొంచుకున్న త్రివిధ దళాలకు కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ నంద్యాల ఎంపీ శబరి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఆదివారం ఉదయం నంద్యాల పట్టణంలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డు నుంచి గాంధీ చౌక్ వరకు మూడు రంగుల జాతీయ జెండాలతో తిరంగ ర్యాలీ జరుగనుంది. సైనిక కుటుంబ సభ్యులు, మాజీ సైనికులు, విద్యార్థులు, యువజనులు, మహిళలు, రైతులు, అన్ని శాఖల అధికారులు, కుల, మత, సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఎన్డీయే కూటమిలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, సోసియల్ మీడియా ప్రతినిధులందరూ స్వచ్ఛందంగా ఈ తిరంగ ర్యాలీలో పాల్గొని యుద్ధంలో పాల్పంచుకున్న త్రివిధ దళాల సైనికులకు కృతజ్ఞతలు, అమరులైన సైనికులకు ఘన నివాళులు అర్పించాలని ఎంపీ శబరి ఆహ్వానించారు.



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరులో నూతనంగా నిర్మించిన శ్రీ గురుపీఠం దేవస్థానం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా నర్సాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్‌మోహన్ రెడ్డిని చైర్మన్ జి.శివకుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

– శివ్వంపేట, మే 16 (నిఘా న్యూస్):

## నిరంతరం ప్రజల మధ్యనే మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**కుంటాల, మే 16 (నిఘా న్యూస్):** కుంటాల మండల కేంద్రంలో ని మున్నూరు కాపు సంఘ భవనంలో నిర్మించిన భూ భారతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నన్న హెూదాను పక్కనపెట్టి రైతులు, కార్యకర్తలకు కేటాయించిన కుర్చీలలో సాధారణ కార్యకర్తలా వారితో పాటు కూర్చుని రెవెన్యూ శాఖ నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొని పలువురి ప్రశంసలు పొందారు. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి.సాధారణ ప్రజలతో కలిసి పోయే నాయకుడే మాకు కావాలని ఈ సందర్భంగా పలువురు చర్చించుకోవడం విశేషం. సాధారణ ప్రజల మధ్య కూర్చొని వారి బాధలు తెలుసుకునే గొప్ప మనసున్న నాయకుడు విఠల్ రెడ్డి అని కొనియాడారు.

## మహమ్మద్ ఖాజాను పరామర్శించిన ఎమ్మెల్యే



**నాగోలు, మే 16 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామానికి చెందిన మమ్మద్ కాజా, మమ్మద్ జానీ వాళ్ళ తమ్ముడుని అత్యవసర చికిత్స నిమిత్తం గత 15 రోజుల క్రితం నాగోల్ సుప్రజా హాస్పిటల్‌లో సర్జరీ జరిగినది. ఇట్టి విషయం తెలిసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ గౌడ్ రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య, శంకర్ గౌడ్ గోదా రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం



**ఎస్.రాయవరం, మే 16 (నిఘా న్యూస్):** దోమల కారణంగా వ్యాప్తి చెందే డెంగ్యూ వ్యాధిని నివారణ ద్వారా నియంత్రించవచ్చని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ వాసంతి అన్నారు.జాతీయ డెంగ్యూ డే సందర్భంగా సర్వసిద్ధిలో శుక్రవారం అహనా ర్యాలీ నిర్వహించారు. వ్యాధులు ప్రబలకుండా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. మనం నివసించే ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే పలు రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు.

## వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీలో కిసాన్ మేళా




**రైల్వేకోడూరు, మే 16 (నిఘా న్యూస్):** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజంపేట ఉద్యానవనంలో డా.వైఎస్ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా – 2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రిబ్బన్ కట్ చేసి కిసాన్ మేళాను ప్రారంభించారు. అగ్రికల్చర్ అధికారులు,సైంటిస్ట్ లు అరవ శ్రీధర్ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న కీలక చర్యలపై వివరించారు. ముఖ్యంగా, పంటల ధరలకు మద్దతు, సాగునీటి ప్రాజెక్టులు, మార్కెటింగ్ సదుపాయాల మెరుగుదల, హార్టికల్చర్ అభివృద్ధికి చేపడుతున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి ఆయన ప్రస్తావించారు.రైతే దేశానికి వెన్నెముక. ఆయన అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి నాంది అంటూ ఆయన పేర్కొన్నారు. స్థానిక రైతులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కిసాన్ మేళాలో మామిడి, నిమ్మ, బొప్పాయ తదితర స్టాల్స్ ఏర్పాటు చేయగా, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయానికి సంబంధించిన ఎన్నో వినూత్న పద్ధతుల గురించి సైంటిస్టె ద్వారా లుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు,సైంటిస్ట్,రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర ,ప్రజలు,పాల్కొన్నారు.



### రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేస్తున్నా...

# మీడియాలో కవరేజీ రావడం లేదు



**హమాలీలు,రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు**

**ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**

**ఖమ్మం, మే 16(నిఘా న్యూస్):** యాసంగి సీజన్‌లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు.భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు.గతం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## చెన్నుగారిపల్లి పంచాయితీ టిడిపి నూతన కార్యవర్గం

**గ్రామ కమిటీ అధ్యక్షుడుగా కె.గోపి,జనరల్ సెక్రటరీ పి.లోకేష్**

**చంద్రగిరి, మే16 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పులివర్తివారిపల్లెలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను శుక్రవారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనలతో టిడిపి నాయకులు,టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిల సమక్షంలో నిర్వహించారు.చెన్నుగారిపల్లి పంచాయతీ టిడిపి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.గోపి,జనరల్ సెక్రటరీ పి.లోకేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే పదిపుట్లబైలు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గంట రఘు,జనరల్ సెక్రెటరీ చుక్కా జయచంద్ర, పేరసానిపల్లి పంచాయతీ టిడిపి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పి.దాము,జనరల్ సెక్రటరీగా కె.చెన్నకేశవులు, కావలివారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శివకుమార్,జనరల్ సెక్రెటరీ ఎన్.సురేంద్రబాబు, కె.వడ్డేపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి.సుధాకర్ నాయుడు,ప్రధాన కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, ఉప్పరపల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రసాద్ రావు, ఉపాధ్యక్షుడిగా రామయ్య,అచ్చమ్మ అగ్రహారం టిడిపి పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం.సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎం.నాదముని నాయుడును ఎన్నుకోవడం జరిగింది. పలువురు టిడిపి నాయకులు, మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నంగా బాబు రెడ్డి,ఏ.ఎం.సి చైర్మన్ కె.సుధాకరయ్య, బొల్లినేని మహేష్, సావిత్రి,ఆలయ కమిటీ మెంబర్ కొత్తపల్లి తులసి నాయుడు,కనుమూరి సురేష్, చంగల్ రాయులు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## స్విమ్స్‌లో అంబులెన్స్ మాఫియా లేదు

**శ్రీ బాలాజీ అంబులెన్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు మోహనాచారి**

**తిరుపతి, మే 16(నిఘా న్యూస్):** తిరుపతి స్విమ్స్ హాస్పిటల్ నందు అంబులెన్స్ మాఫియా లేదు అని శ్రీ బాలాజీ అంబులెన్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు ఏ. మోహనాచారి అన్నారు, స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆ సంఘం నాయకులుతో కలిసి రామచంద్ర వెంకట మాట్లాడుతూ సిమ్స్ హాస్పిటల్ స్థాపించిన మొదల నుంచి అంబాసిడర్ కార్లతో అంబులెన్స్‌గా అప్పట్లో వాడుతున్నామని అంబులెన్స్ వరకు 17 బండ్లతో సొసైటీగా కొనసాగుతున్నామని ఈ 17 మందితో డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం ను గౌరవ అధ్యక్షుడిగా సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని అప్పటి సిమ్స్ యాజమాన్యం సహకరిస్తూ అప్పటి సీన్స్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం 2005 నుండి 2010 వరకు వాహనానికి 350 రూపాయలు చొప్పున నెలకు 5950 రూపాయలు పార్కింగ్ ఫీజు సైతం కట్టే వారమని తెలిపారు . అలాగా ఏ సమస్యలు లేకుండా జరుగుతున్న ఈ అంబులెన్స్ సర్వీస్ లో కొత్తగా ఇద్దరు మునికృష్ణ గిరి వారు ఫ్రీ సర్వీస్ అనే పేరుతో రెండు అంబులెన్సులు పెట్టి అధికారులను మోసం చేస్తూ మా సొసైటీకి చెడ్డ పేరు రావడానికి కృషి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గుణశేఖరు, శంకర, చందు, చంగల్ రాయులు, రమేష్ బాబు, రవిశంకర్, సిద్దయ్య, బాలయ్య, గణేష్, చరణ్ తేజ, మధుసూదన్, కళ్యాణ్, తులసి ప్రసాద్ లు పాల్గొన్నారు.




## గచ్చిబౌలి భూములపై సుప్రీం ధర్మాగ్రహం

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ హర్షం**



**హైదరాబాద్, మే 16(నిఘా న్యూస్):** కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం పట్ల ఎన్విరామ్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు రంగయ్య హర్షం వ్యక్తం చేశారు. పర్యావరణం తరపున మాట్లాడేవారు ఎవరూ లేరన్న నిర్లక్ష్యంతో, ఎవరేమి మాట్లాడినా మేము పట్టించుకోము అనే రీతిలో నిరంతరం పర్యావరణ విధ్వంసాలకు పాల్పడే వారికి కోర్టు హెచ్చరిక చెంపపెట్టని పేర్కొన్నారు. కంచగచ్చిబౌలిలో తక్షణమే చెట్లు నాటి పూర్వస్థితిని నెలకొల్పకుంటే రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు అనేకమంది అధికారులు జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని సుప్రీం చేసిన హెచ్చరికను ఆయన ఆహ్వానించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలక పార్టీలకు, ప్రభుత్వాలకు కేవలం అధికార అవసరంతో కూడిన అభివృద్ధి మంత్రమే ఉండకూడదని, తరాలు సుభిక్షంగా ఉండాలంటే పర్యావరణ పరిరక్షణ తోనే సాధ్యమన్న ధ్యాస ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏ ప్రభుత్వాలకైనా పర్యావరణ సుస్థిరత కు పెద్దపీట వేయాలన్న ఆలోచన ఉండాలని ఆయన హెచ్చరించారు. ఓట్ల రాజకీయాలతో పర్యావరణ భావజాలానికి చెల్లుచీటీ కట్టిన ప్రభుత్వాలకు, అధికారులకు సుప్రీం సిజెఐ జస్టిస్ గవాయ్ ఆగ్రహం ఒక హెచ్చరిక అని, దాన్ని ఒక తారక మంత్రం లా తీసుకొని ఇకనైనా పర్యావరణ పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని రంగయ్య విజ్ఞప్తి చేశారు. ఏదేమైనా అనేక కీలక సందర్భాల్లో బాధితుల తరపున కోర్టులు ప్రత్యేక చొరవ తీసుకొంటుండటం భారత న్యాయ వ్యవస్థ తన ఔన్నత్యాన్ని నిరంతరం నిలబెట్టు కోవడం అభినందనీయమని రంగయ్య పేర్కొన్నారు. సుప్రీం ధర్మాసనం చొరవకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఈపీ డీసీ )ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థుల ఎదుగుదలకు క్రీడలు ముఖ్యం

**వలిగొండ, మే 16(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడలు చాలా ముఖ్యమైనవని యువ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీమ్ పాష తెలిపారు. శుక్రవారం ఉదయం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి కాలం క్రీడల శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ వేసవికాలంలో సెలవుల్లో విద్యార్థులు తమ సమయాన్ని సెల్ ఫోన్లతో, టీవీలతో గడపకుండా క్రీడా మైదానంలో గడపాలి. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుంది. తోటి విద్యార్థులతో స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. వారిలో పోరాట పటిమ, పాజిటివ్ దృక్పథం ఏర్పడుతుంది. దీంతో మానసిక ఒత్తిడి దరిచేరదు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరమై, క్రమ శిక్షణ కలిగిన మంచి పౌరులుగా తయారవుతారు. హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి కాల క్రీడల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం. 100 మందికి పైగా విద్యార్థులు క్యాంప్ కి హాజరవడం శుభపరిణామం. విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించి రాబోయే రోజుల్లో పెద్ద క్రీడాకారులుగా విజయం సాధించాలి. ప్రతి ఒక్కరూ శిక్షణ కాలం పూర్తయ్యేంత వరకు పాల్గొని వేసవి కాల శిక్షణ శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సలీమ్ పాష తన వంతుగా శుక్రవారం విద్యార్థులకు కోడి గుడ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ తరపున సలీమ్ పాషకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి, నాగేల్లి వలి, ఉపాధ్యక్షులు మైసోళ్ల శ్రీకాంత్, సభ్యులు దయ్యాల వెంకట్, దంతూరి వెంకటేశం, వ్యాయామ ఉపాధ్యాయులు గంధమల్ల స్వామి రాజ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు మల్లేశం, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ పోలేపాక సాయి కుమార్, పంచాయితీ కార్యదర్శి జోగు సైదులు, పట్టణానికి చెందిన పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఎంపీని అవమానించిన కాంగ్రెస్

**జేఎంఎం గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు లంకేశ్వరపు రామచందర్ రావు ఖండన**



**వరంగల్, మే 16 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణకు హహ్వానం లేకుండా దళిత మాల కులానికి చెందిన వంశీని ఇలా అవమానం పరిచడాన్ని గ్రేటర్ వరంగల్ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తున్నది.

## కామ్రేడ్ మారోజు వీరన్న 26వ వర్ధంతి

**రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే**



**వరంగల్, మే 16 (నిఘా న్యూస్):** వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నను ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్‌లో కాల్చి చంపింది. మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్, కాన్షీరామ్ చూపిన సిద్ధాంత మార్గములో సామాజిక న్యాయం, బహుజన రాజ్యం కోసం దేశంలోనే వినూత్నంగా ఉద్యమాన్ని ప్రారంభించిన కామ్రేడ్ మారోజు వీరన్న ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని బహుజన రాజ్య స్థాపనకు కృషి చేయాల్సిన అవసరముంది.వీరన్న 26 వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముంది. సామాజిక న్యాయం, బహుజన రాజ్యం అనే నినాదంతో తెలంగాణలో ఉదృతంగా కొనసాగుతున్న ఉద్యమాన్ని వీరన్న స్ఫూర్తితో, వీరన్న సిద్ధాంతంతో మరింత శాస్త్రీయంగా ముందుకు తీసుకపోవాల్సిన అవసరముంది.


## కురుమ భవన్ సభ్యత్వాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



**ఉప్పల్, మే 16 (నిఘా న్యూస్):** ఉప్పల్ కురుంబ భవన్ మెంబర్షిప్ ను ప్రభుత్వ ఉప్పల్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శుక్రవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుమ కులస్తులందరూ ఐక్యంగా నిలిచి త్వరగా కురుమ భవన్ నిర్మాణం పూర్తయ్యేలా అందరూ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క కురుమ తప్పనిసరిగా మెంబర్షిప్ తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గే మల్లేశం, రాష్ట్ర హైకోర్టు జిపిఏ గొరిగే మల్లేష్ కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## 30ఏళ్ళు దాటితే బీపీ పరీక్షలు తప్పనిసరి

**నేడు ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం**



**హైదరాబాద్, మే 16 (నిఘా న్యూస్):** 30 ఏళ్లకు పైబడి ఉన్న ప్రతి ఒక్కరూ తమ బీపీని పరీక్షించించుకోవాలని మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ మురళి క్రిష్ణ సూచించారు. మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ముందస్తు గుర్తింపు ప్రాణాలను రక్షించగలదని, నిపుణుల పర్యవేక్షణతో హైపర్‌టెన్షన్‌ను సమర్థవంతంగా నియంత్రించి దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించవచ్చన్నారు. 'మీ రక్తపోటు తెలుసుకోండి–అదుపులో ఉంచండి' అంటూ కేర్ హాస్పిటల్స్ తరపున ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## ఎం.ఎం.టి.ఎస్ సేవలను విస్తృతం చేయండి

- మెట్రో రైలు చార్జీలు పెరిగిన నేపథ్యంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ విజ్ఞప్తి
- రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం

**హైదరాబాద్, మే 16 (నిఘా న్యూస్):** మెట్రో రైల్ చార్జీలు పెరిగిన నేపథ్యంలో ఇండియన్ రైల్వేస్ ద్వారా హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న ఎం ఎం టి ఎస్ ను పౌరులు సద్వినియోగం చేసుకునే విధంగా రైల్వే అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేయాలని శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్ కుమార్ జైన్ ని కలిసిన సందర్భంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ సూచించారు. ఎన్ ఎఫ్ సి వద్ద బ్రిడ్జ్ విస్తరణ, మౌలాలి స్టేషన్ ఆధునీకరణ కు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు కొరకు జిహెచ్ఎంసి, ఆర్టిసి, ఐడిసి,రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు హిందూ విశిష్ట వ్యక్తుల ఆత్మీయ సమావేశం

**తిరుపతి జిల్లావిశ్వ హిందూ పరిషత్**



**తిరుపతి, మే 16 (నిఘా న్యూస్):** విశ్వ హిందూ పరిషత్,విశేష సంపర్క విభాగం తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రముఖులైన వ్యక్తులతో తిరుపతి నగరంలోని వరదరాజ నగర్ లో గల బాలాజీ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్ లో నేటి శనివారం సాయంత్రం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ సమావేశానికి విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క విభాగం జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొని మార్గదర్శనం చేస్తారని విశ్వ హిందూ పరిషత్ విశేష సంపర్క విభాగం జిల్లా ప్రముక్ దిండుకుర్తి నరసింహులు తెలిపారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం, హిందూ సమాజ అభ్యున్నతికి ప్రతిష్టాత్మకంగా సేవలందిస్తున్న ప్రముఖులతో సమన్వయం ఏర్పరచడం, వారి సూచనలను స్వీకరించడం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడమే అని తెలియజేశారు.

## అక్రమ సంబంధం కోసం... భర్తను హత్య చేయించిన భార్య



**వలిగొండ, మే 16 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సంగెము గ్రామంలో భీమలింగం కత్వ వద్ద రెండు రోజుల క్రితం మృతదేహం లభించడం జరిగింది. సంగెము గ్రామ పంచాయతీ కార్యదర్శి కుక్కుడాల జితేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది. శుక్రవారం రామన్నపేట సిఐ వలిగొండ ఎస్సై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరికి చెందిన బేరు సురేష్ ఇటీవల భీమలింగం కత్వలో మృతదేవం లభ్యం కావడంతో పోలీసులు విచారణ చేపట్టగా బేరు సురేష్ భార్య మంగ అక్రమ సంబంధం పెట్టుకొని పల్లెర్ల స్వామి అనే వ్యక్తితో హత్య చేయించడం జరిగింది. పోలీసుల సమక్షంలో నేరం ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ చేయడం జరిగింది. అని పోలీసులు తెలిపారు ఈ సమావేశంలో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ ట్రైని ఎస్సై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల బలహీనతలే..
# మోసగాళ్లకు పెట్టుబడి

- మల్టీ లెవెల్ మార్కెటింగ్ జోలికి వెళ్ళవద్దు
- రూపాయి ఆశ చూపి 100 రూపాయలు గుంజుతారు
- వారి ఆకర్షణీయ మైన సభలు సమావేశాలకు హాజరు కావద్దు
- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మే 16 (నిఘా న్యూస్):** ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు, రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి అని నిత్యవసర సరుకులు, గృహొపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు. ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మ రాదని ఎస్పీ తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం. గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరు వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

# సాగు ఖర్చు తగ్గింపు పై సలహాలు



### అసుపాక గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**అశ్వారావుపేట, మే 16 (నిఘా న్యూస్):** సాగు ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందాలని, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట శాస్త్రవేత్తలు డి.స్రవంతి,పి.శ్రీలత అసుపాక గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో భాగంగా శాత్రవేత్తలు యూరియా అధికమోతాదులో వాడకూడదని,అని దాని వలన సాగు ఖర్చు పెరగటమే కాకుండా భూమిలో ఉన్న సూక్ష్మజీవుల సంఖ్య కూడా తగ్గిపోతుందని, అలాగే అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. అన్నదాతలు సుస్థిర ఆదాయాన్ని పొందటానికి పంట మార్పిడిని అవలంబించాలని అలాగే సమగ్ర సశ్యరక్షణ చర్యలు చేపట్టి పురుగు మందుల వాడకం తగ్గించాలని లేని పక్షంలో పురుగుమందుల అవశేశాలు ఆహారాన్ని విషతుల్యం చేసి మానవాళి ఆరోగ్యాన్ని ఫ్లినింపచేస్తుందని పి.శ్రీలత తెలియచేసారు.

నీటికుంటలు, ఇంకుడు గుంతలు నిర్మించుకొని నీటి విలువ సమ్మర్థ్యాన్ని పెంచుకోవాలని అలాగే బహుళార్ధసాధక చెట్లను పెంచుకోని వాతావరణ కాలుష్యాన్ని, నెల కోతను తగ్గించుకోవాలని శాత్రవేత్త డి. స్రవంతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు, వ్యవసాయ అధికారి శివరామ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీంద్ర రావు, సతీష్, పశువుల డాక్టర్ స్వప్న, పంచాయతీ సెక్రటరీ మోతిలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మతోన్మాదం అభివృద్ధికి అడ్డుగోడ

- దేశంలో రైతు, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు
- ఏఐకేఎంఎస్ నేత ప్రకాశ్




**కారేపల్లి, మే 16(నిఘా న్యూస్):** మతోన్మాధ విధానాలు దేశాభివృద్ధికి తీవ్ర అటంకం కల్గిస్తాయని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై.ప్రకాష్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం మాధారలో రైతుకూలీ సంఘం సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే స్వామినాధన్ కమీషన్ సిపార్సులు అమలుచేయాటమే మార్గమన్నారు. రైతు గిట్టుబాటు ధరకల్పించకుండా రైతును దివాళా తీయించే విధంగా మార్కెట్ల ప్రయివేటీకరణ,విద్యుత్ ప్రయివేటీకరణ, ఎరువుల సబ్సీడీలు తగ్గింపువంటి చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలని రద్దుచేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకవచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. దీంతో కార్మికుల 8 గంటల పని విధానం రద్దు చేయబడి 12 గంటల పని చేయాల్సి వస్తుందన్నారు. దేశాభివృద్ధిలో అసంఘటిత కార్మికుల పాత్ర మరవలేనిదని వారికి కనీస హక్కులు లేకుండా ఉన్నాయన్నారు. కార్మిక కర్షక, ఉద్యోగుల హక్కుల కోసం జూల్కె 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు కోయిల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, కుర్ర శ్రీను, గడ్డం వెంకన్న, బీ.వీరు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో ఇస్రో చైర్మన్ పూజలు

**శ్రీకాళహస్తి, మే 16 (నిఘా న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ఆలయానికి ఇస్రో చైర్మన్ వి. నారాయణ కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి ఆలయానికి చేరుకున్నారు.వారికి ఆలయ ఏఈఓ సతీష్ మాలిక్ ప్రత్యేకంగా స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనం ఏర్పాటు చేశారు. ఇస్రో చైర్మన్ కి స్వామి అమ్మవారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలు అందజేశారు.

## అవుకులో బండలాగుడు పోటీలు


- ప్రారంభించిన టిడిపి మండల కన్వీనర్ ఐవి ఉగ్రసేనారెడ్డి



**కొలిమిగుండ్ల, మే 16 (నిఘా న్యూస్):** అవుకు పట్టణంలోని చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ లో టిడిపి మండల కన్వీనర్ ఐవి ఉగ్రసేనారెడ్డి బండలాగుడు పోటీలను శుక్రవారం నాడు ఘనంగా ప్రారంభించారు. పోటీలలో గెలుపొందిన వృషభరాజముల యజమానులకు లక్ష రూపాయల బహుమతిని టిడిపి మండల కన్వీనర్ ఐ .వి. ఉగ్రసేనారెడ్డి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల నాగిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శివారెడ్డి, వెంకట రమణ నాయక్, అరుణ్ నాయక్, దంతెల రమణ, తిక్కన్న, మద్దిలేటి గౌడ్, ఇంకా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కెఆర్‌పి స్పేస్ సెంట్రల్ స్కూల్‌లో విద్యార్థి మృతి

- భవనంపై నుండి కింద పడిన విద్యార్థి ఇస్రాత్ అలీ
- సెలవుల్లో పాఠశాలలో విద్యార్థులు ఏం చేస్తున్నట్టు
- విద్యార్థి మృతితో గ్రామంలో విషాదం



**సూళ్లూరుపేట, మే 16 (నిఘా న్యూస్):** సూళ్లూరుపేటలో ఇస్రో షార్ ఉద్యోగుల నివాస ప్రాంతమైన పులికాట్ నగర్ కాలనీలోని స్పేస్ సెంట్రల్ స్కూల్‌లో గురువారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పదో తరగతి చదువుతున్న ఇష్రాత్ అలీ స్కూల్ టెర్రస్‌పై ఆడుకుంటున్న సమయంలో అనుకోకుండా భవనంపై నుంచి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతనిని వెంటనే చెన్నైలోని రామచంద్ర హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 16వ తేదీ అతడు మృతి చెందాడు. ఇష్రాత్ మృతితో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనతో స్కూల్ నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వేసవి సెలవుల్లో స్కూల్ ఎందుకు తెరిచి ఉంది. విద్యార్థుల భద్రత కోసం తీసుకున్న జాగ్రత్తలేంటన్న ప్రశ్నలు వేడెక్కుతున్నాయి. ఘటనపై ఇప్పటివరకు స్కూల్ ఇన్‌చార్జ్‌లు, షార్ అధికారులు స్పందించకపోవడంతో తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# మంత్రులను అడ్డుకున్న బిఆర్ఎస్ నేతలు

- వడ్ల కొనుగోలులో ప్రభుత్వం జాప్యం చేస్తుంది
- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలని డిమాండ్
- అడ్డుకున్న పోలీసులు





**లోకేశ్వరం, మే16 (నిఘా న్యూస్):** కుంటాలలో మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరిగిన భూ భారతి కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్కని అడ్డుకున్న ముథోల్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి డాక్టర్.కిరణ్ కొమ్రేవార్ జడ్పీటీసీ మాజీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్, కుంటాల మండల నాయకులు దత్తాత్రి నిర్మల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి దశరథ్ వంశీ రజనీకాంత్ దత్తు వంశీ రజినీకాంత్ డా.శ్రీనివాస్ గిస్కుల పోశెట్టి రమేష్, నకిది లక్ష్మన్ ఎర్రం మహేష్ రావుల పోశెట్టి,రవి, రావుల వనిత, హసడే సజన్, పురంశెట్టి రవి ఇతర కార్యకర్తలు పాల్గొని మంత్రులని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన నాయకులను అరెస్టు చేసి నర్సాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన హామీలు నెరవేర్చమని నిరసన తెలిపితే అరెస్టు చేయడం సరికాదన్నారు.వరి ధాన్యం సేకరణలో ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుంది అన్నారు. నిరసనలో వివిధ గ్రామాల కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com